


ఆ రోజు పోలేరమావాస్య. అందరూ తమ ఇళ్ళల్లో పండుగ చేసుకొనే రోజు. కానీ వేదాంత్ ఇంటిలో మాత్రం పండుగ లేదు. కారణం ఆ రోజు అతని తండ్రి తద్దినం. బ్రాహ్మణుడు తన తంతు ముగించుకొని వెళ్ళేసరికి మధ్యాహ్నం రెండయింది.

ఇద్దరు భోక్తలతో కూర్చొని వేదాంత్ భోజనం ముగించుకొని లేచేసరికి మూడయింది. తర్వాత ఆడవాళ్ళు కూర్చొని తినడం ఆరంభించారు. నడుం వాలుద్దామని

మంచం మీదకి చేరాడు వేదాంత్. తను చిన్నప్పుడు స్కూల్లో చదివే రోజుల్లో తద్దినానికి తరలివచ్చేవారు జనం. సీజను కాకపోయినా పనసకాయ పొట్టు ఆవపెండి పెట్టి చెయ్యాల్సిందే. అదంటే తన తాతగారికి ఎంతో ఇష్ట మట. దానితో పాటు మరో రెండు కూరలు, పరమాన్నం, గారెలు ఉండేవి. వచ్చిన అతిథులు సుష్టుగా తిని త్రేన్చి వెళుతుంటే నానమ్మ కళ్ళల్లో ఆనందసాగరపు అలలు సునామీ అలలుకన్నా ఉవ్వెత్తున లేచి పడుతుండేవి. వాంఛనీయం కాదుగానీ తాతగారి తద్దినం ఎప్పుడెప్పుడూ వస్తుందా అని ఎదురు చూసే రోజులు కూడా ఉండేవి. ఇప్పుడు తండ్రి తద్దినం వస్తుందంటే గుండె లయ తప్పుతుంటుంది.

అత్తెసరు జీతాలు. పదేళ్ళుగా ఇంజనీరింగ్ చదువుతున్న కొడుక్కి మనియార్డర్లు, కూతుళ్ళకు అడపాదడపా కాన్పులు, మనవడు మనవరాళ్ళకు పుట్టినరోజున అరకాసు బంగారం కొనడం. ఇవన్నీ తలకు మించి బరువయి పోతున్న రోజులు. అందులో ఈ కరువు కాలంలో తద్దినం నాటికి అదనంగా వెచ్చాలు, కూరలు, నారలు తేవడం, బ్రాహ్మణుడికి దానాలు, భోక్తలకు దక్షిణ ఇచ్చుకొనేసరికి బడ్జెట్ లోటు స్పష్టంగా తెలిసి వచ్చేది. ఇవన్నీ ఆడవాళ్ళకు పట్టవు. ఆలోచిస్తూనే మాగన్నుగా నిద్ర పట్టింది. ఇంతలో ఇల్లాలి కేక. అదిరిపడి లేచాడు వేదాంత్.

"దీనమ్మ కడుపు కాలా! నిక్షేపం లాంటి వెండి గిన్నె ఎత్తుకుపోయింది"

శ్రీమతి శోకాలు పెడ్తోంది. మంచం మీది నుంచి ఉరికి పెరట్లోకి వెళ్ళాడు వేదాంత్. పెళ్ళాం, పిల్లలూ పెరటి ద్వారం వైపు చూసి గోల పెడుతున్నారు. మొగుణ్ణి చూడగానే సర్రుమని లేచిందామె.

"వచ్చారా! దొంగలు పడ్డ ఆరు నెలలకు మొరిగిందట.. ఆ ప్రాచ్యపు కుక్క" ఆపకుండా శాపనార్థాలు పెడుతోంది కామేశ్వరి. వేదాంత్‌కి ఉవ్వెత్తున కోపం వచ్చింది. తనని కుక్కతో పోల్చినందుకు కాదు. అంతకు ముందు విశ్వాసం లేని జంతువులతో ఎన్నోసార్లు సతీమణి తనని పోల్చింది. అయినా తమాయించుకొని "ఏంటమ్మా ఏమయింది?" అని చిన్న కూతురిని అడిగాడు వేదాంత్.

"మరేమో నాన్నా! నల్ల కుక్కలేదూ, నానమ్మ వెండిగిన్నె ఎత్తుకుపోయింది" పాఠం




## సహస్ర వ్యాసకర్తకు సన్మానం

ప్రముఖ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ షేక్ అబ్దుల్ హకీం జాని రచించిన వేయికి పైగా సచిత్ర వ్యాసాలు రాష్ట్రం నుండి వెలువడుతున్న ప్రముఖ దిన, వార, మాస పత్రికలలో ప్రచురించబడిన సందర్భంగా ఇటీవల గుంటూరు జిల్లా, తెనాలి మాంటిస్సోరి పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధిపతి ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారితో పాటు స్కూల్ ప్రిన్సిపాల్ జేమ్స్‌మోర్లే, కరస్పాండెంట్ జోస్ సెబాస్టియన్ ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అప్పజెప్పినట్లు చెప్పిందామె.

"ఇంకా చూస్తారేమిటి అలా గుడ్లప్పజెప్పి? వెళ్ళి వెతికి గిన్నె పట్రాండి."

కామేశ్వరి డిక్రీకి అప్పీలు లేదు.

భుజం మీదికి తువ్వాలు కూడా వేసుకోకుండా ముందుకు కదిలాడు వేదాంత్. పెరటి వెనుక రోడ్డుంది. రోడ్డుకి పక్కనే చెరువుంది. కుక్క ఎక్కడా కనుచూపు మేర కానరావడం లేదు. చెరువు గట్టుమీదికి నడిచాడు. ఉండుండి కామేశ్వరి కాంభోజరాగం చెవులకు సోకుతోంది. ఇంటికన్నా గుడి పదిలం. చెరువు గట్టు మీదనే కాస్సేపు కూచున్నాడు. చల్లని పిల్ల తెమ్మెరలు వస్తున్నాయి. కాలయాపన చేస్తే లాభం లేదు. ఏదో ఒకటి చెయ్యాలి. చెరువుకి అటువైపు కొన్ని ఇళ్ళు న్నాయి. వాటి పెరటి గుమ్మాలు కనపడుతున్నాయి. దగ్గరగా నడిచి వెళ్ళాడు. ఒకటి అరా తలుపులు తెరిచి ఉన్నాయి. బిడియంగా తొంగి చూసి వస్తున్నాడు వేదాంత్.

నల్లకుక్క జాడ లేదు. మరికొన్ని అడుగులు



## ఒద్దు ఒద్దన్న



నిన్ను చూడని కళ్ళకు నిదరకూడా
పట్టదు
నువ్వు తాకని ఒంటికి ఆకలైనా
పుట్టదు
ఎన్నిసార్లు నీ కౌగిలిలో గువ్వలా
ఒదిగినా రోజు కొత్తేగా
పిలిచేను కౌగిలింత రమ్మని. యిమిడి
పొమ్మని
నిగనిగ నీ కళ్ళు నిలువెత్తు
అద్దాలు
నిలబడి చూసుకుంటానందాలు
నడకేది అన్నాను నడిచింది ఒకసారి
నడుమేది అన్నాను నవ్వింది వయ్యారి
లేదనిపించే నీ నడుము
నాదనిపించెను ఈ క్షణము
పూలతోడ నిన్ను కూడా
ముడుచుకుందును
పెదవిపైన ఒదిగిన నిను
కదలనీయను
కోరికలేక కోవెలలోన వెలుగై కరిగే
దీపం నీవు
దీపంలోని తాపం తెలిని ధన్యను చేసే
దైవం మీరు
ముద్దు ముద్దుగా నను
చూసుకున్నావు
ఒద్దు ఒద్దన్న నిన్ను నే వదిలిపెట్టను

– గణేష్‌పూడి

ముందుకు వేసి నడిచాడు. కొత్తగా కట్టిన ఇల్లు, పెరటి తలుపు బలిష్ఠంగా ఉంది. కాస్త నెమ్మదిగా తోశాడు. తెరుచుకుంది. కమ్మని వాసన నాసికా పుటలకు సోకింది. అది పనసపొట్టు, ఆవపిండి పెట్టి వండిన కూర. తన తాత, తండ్రికి ప్రియమైనది. దాన్ని అమ్మ తర్వాత మరొక్కళ్ళే తమ కుటుంబంలో అంత కమ్మగా వండగలరు. ఇన్నేళ్ళు వచ్చినా కామేశ్వరికి చేతకాదు తిట్ల దండకం వల్లించడం తప్ప. వేదాంత్‌కి తెలియకుండా అడుగులు ముందుకు పడ్డాయి.

ఇంటి తలుపులు తోసి మడిచిన అరిటాకు పట్టుకొని వస్తోంది వాణి. ఇద్దరి కళ్ళు కలుసుకున్నాయి. కళ్ళ బాసలు ఆత్రేయకు మాత్రమే కాదు, మనసున్న మనుష్యులందరికీ తెలుస్తాయి.

"మామయ్యా! పెదమామయ్యా!" సంబరం, ఆశ్చర్యం, ఆనందం ఏక కాలంలో ధ్వనించాయి వాణి గొంతులో.

"ఎవరూ? ఎవరంటే మాట్లాడవేంటి?"

తలుపులు రెండు బార్లా తెరిచి బయటకు వచ్చాడు సిద్ధాంత్. మగాళ్ళిద్దరూ మంత్రముగ్ధుల్లా నిలబడిపోయారు.

సిద్ధాంత్ ముందుగా తేరుకొని

"అన్నయ్యా వచ్చావా? ఎన్నాళ్ళకు.." గొంతు జీరబోయి మాటలు మౌనరాజ్యానికి మరలిపోయాయి.

వాణి వింటిని వదిలిన బాణంలా కదిలింది. చేయి కడుక్కొని వచ్చి వేదాంత్ కాలికి నమస్కరించింది.

"సుఖీభవ.. కళ్యాణమస్తు.." వేదాంత్ పెదవులు అప్రయత్నంగా ఉచ్చరిస్తున్నాయి.

"రండి మామయ్యా! రండి లోపలికి" వాణి ఆప్యాయంగా చెయ్యి పట్టుకొని తీసుకు వచ్చింది హాలులోకి. కుచేలుడి ఇంటికి కృష్ణుడు వచ్చినట్లు సిద్ధాంత్ తన వంటి మీది తువ్వాలుతో సోఫా మీది ధూళి తుడిచి శుభ్రం చేశాడు. వేదాంత్ వేదాంతిలా సోఫాలో కూర్చుండిపోయాడు. అతని దృష్టి గోడ మీదకి మళ్ళింది. తాత, నానమ్మ ఫోటో, ఆ పక్కనే తల్లీ, తండ్రి ఫోటోలకు దండలు వేసి ఉన్నాయి. వేంకటేశ్వరుడి ఫోటో, గ్రామదేవత ఫోటో చూస్తున్న వేదాంత్ దృష్టి ఆగిపోయింది. ఆ పక్కన తమ దంపతుల ఫోటో. ఇప్పుడతని మనస్సు గుడ్డపెట్టి తుడిచిన అద్దంలా ఉంది.

"తమ్ముడూ! ప్రశాంత్ ఏడిరా?"

వేదాంత్ గొంతు గద్గదమయింది. కీర్తిశేషుడైన తండ్రి పేరది.

"ప్రశాంత్ ఇంజనీరింగు చదవడానికి తిరుచ్చి వెళ్ళాడన్నయ్యా"

ఇంతలో వాణి గ్లాసుతో మజ్జిగ తీసుకు వచ్చింది. అప్రయత్నంగానే అందుకున్నాడు. పచ్చిమిర్చి, దబ్బాకు, చిటికెడు ఉప్పు వేసి ఉన్న మజ్జిక అది. వాణి బైటిపిల్ల కాదు. తన పెద్దక్క కూతురు. ఆ ఇంటి కోడలయి వచ్చింది. కానీ తోటికోడళ్ళ మధ్య సఖ్యత కరువయింది. సంవత్సరాలుగా సాగుతున్న అంతర్గత పోరు కుటుంబ విచ్ఛిన్నతకు దారి తీసింది. చిన్నోడు కట్టుబట్టలతో బయటకు వచ్చేశాడు. పెళ్ళాం నోటికి జడిసి వేదాంత్ నిశ్శబ్దమూర్తయి పోయాడు. ఆ ఇంటి మీది కాకి ఈ ఇంటి మీదకి వాలేదు కాదు.

"మామయ్యా! అత్తయ్యకు ఇవ్వండి. పిల్లల కిష్టం" వాణి అందించిన గిన్నె అందుకున్నాడు వేదాంత్. అదే వాసన.. తనకిష్టమైనది. అప్రయత్నంగా చూశాడు పనసకాయ పొట్టు కూర గిన్నెలో కుక్కి ఉంది. ఆ గిన్నె కోసమే తను వెతుకుతున్నది. కూర కాదు ముఖ్యం. వాణి ఇచ్చిన వెండి గిన్నె. అందులో ఉంది కూర. ఇక్కడికెలా వచ్చింది చెప్మా? "చెరువు వద్ద నాన్న పిండం కలుపుతుంటే నల్లకుక్కొకటి వెండి గిన్నె నోట కరుచుకొని వచ్చి పడేసింది. ఇది అమ్మ వాళ్ళ కన్నవారింటి నుండి అరణంగా తెచ్చిందని నాకు బాగా తెలుసు అన్నయ్యా"

ఆత్మలు అప్పుడప్పుడూ పశుపక్ష్యాదుల రూపాన, అదీ నల్లకుక్క రూపంలో వస్తుంటాయా అనుకున్నాడు వేదాంత్. ఇనేళ్ళ తర్వాత ఇద్దరు అన్నదమ్ముల కుటుంబాలను కలిపిన నల్లకుక్కకి నమస్కరించాలో, వెండి గిన్నెని అభినందించాలో తేల్చుకోలేకపోతున్నాడు వేదాంత్. ❋

### ఇంటింటి పజ్యాలు



ఆ
రు
ద్ర

**ఇవి నా కళ్ళద్దాలేనా?**



పరీక్ష ఫలితాల పేజీలలోని అన్ని
నెంబర్లు
పనికట్టుకొని చదివే చదువర్లు
మొట్టమొదట పూపురీడర్లు
కట్టకడపట తప్పిన కుర్రాళ్ళ ఫాదర్లు